

కథా కౌముది

Crystal Ball – మిథ్య Bhaskar Pulikal/నిర్మలొదిత్య

Emergent Realism – Toward a New Literary Imagination

Emergent Realism is an emerging literary mode that seeks to extend realism beyond the psychological and social frameworks that shaped twentieth-century fiction. If Magical Realism revealed the mythical within everyday life, and postmodern literature questioned the stability of truth and narrative itself, Emergent Realism explores how new realities arise from the interaction of consciousness, science, memory, technology, ecology, and cosmic scale. It is fiction shaped by the intellectual climate of the twenty-first century.

In literary spirit, it recalls the existential unease of Franz Kafka, the metaphysical labyrinths of Jorge Luis Borges, the philosophical imagination of Italo Calvino, and the speculative precision of Ted Chiang. Yet Emergent Realism differs from fantasy or conventional science fiction in one crucial way: its extraordinary elements do not arrive as escapes from reality, but emerge naturally from reality itself — from scientific possibility, ecological interdependence, collective memory, artificial intelligence, evolutionary time, and the unseen patterns connecting human existence.

Rather than offering simple linear plots or fixed certainties, these stories often invite readers into layered experiences where emotion, philosophy, and scientific awareness coexist. The result is fiction that remains deeply human while expanding the reader's sense of what reality itself may contain. In this sense, Emergent Realism may be viewed as one of the first literary forms attempting to fully articulate the psychological, technological, and existential condition of contemporary humanity.

ఎమర్జెంట్ రియలిజం – నూతన సాహిత్య ఊహకు దారితీసే కథనం

ఎమర్జెంట్ రియలిజం అనేది ఇరవయ్యో శతాబ్దపు వాస్తవిక కథన పరిమితులను దాటి ముందుకు సాగేందుకు ప్రయత్నించే కొత్త సాహిత్య ధోరణి. మ్యాజికల్ రియలిజం సాధారణ జీవితంలో పురాణాత్మకతను ఆవిష్కరించినట్లే, పోస్ట్‌మాడర్న్ సాహిత్యం సత్యం మరియు కథన స్థిరత్వాన్ని ప్రశ్నించినట్లే, ఎమర్జెంట్ రియలిజం చైతన్యం, శాస్త్రం, జ్ఞాపకం, సాంకేతికత, పర్యావరణం, విశ్వవ్యాప్త కాల పరిమాణాల పరస్పర సంబంధాల నుంచి ఉద్భవించే కొత్త వాస్తవాలను అన్వేషిస్తుంది. ఇది ఇరవై ఒకటో శతాబ్దపు మేధో వాతావరణం నుంచి పుట్టుకొస్తున్న కథనం.

ఈ ధోరణిలో Franz Kafka రచనల ఆంతర్య అసౌకర్యం, Jorge Luis Borges కథల తాత్విక గూఢత, Italo Calvino ఊహాత్మక నిర్మాణ వైవిధ్యం, Ted Chiang రచనల శాస్త్రీయ–తాత్విక సున్నితత్వం ప్రతిధ్వనిస్తాయి. అయితే ఎమర్జెంట్ రియలిజం సాంప్రదాయ ఫాంటసీ లేదా సైన్స్ ఫిక్షన్‌లా వాస్తవం నుంచి పారిపోదు. ఇందులోని అసాధారణత వాస్తవానికి విరుద్ధంగా కాకుండా, వాస్తవం నుంచే సహజంగా ఉద్భవిస్తుంది — శాస్త్రీయ సంభావ్యతల నుంచి, పర్యావరణ పరస్పర ఆధారితత్వం నుంచి, సమూహ జ్ఞాపకాల నుంచి, కృత్రిమ మేధస్సు నుంచి, పరిణామ కాల గమనంనుంచి, మరియు మానవ జీవితాన్ని కలిపి ఉంచే కనిపించని నిర్మాణాల నుంచి.

ఈ కథలు సాధారణ రేఖీయ కథనాలను లేదా స్థిర సమాధానాలను ఇవ్వవు; భావోద్వేగం, తాత్వికత, శాస్త్రీయ అవగాహన — ఇవన్నీ ఒకేసారి సహజీవనం చేసే అనుభవంలో పాఠకుడిని ప్రవేశపెడతాయి. అందువల్ల ఎమర్జెంట్ రియలిజం ఒకేసారి అత్యంత మానవీయంగాను, అదే సమయంలో వాస్తవాన్ని కొత్త

కోణంలో చూడమని పాఠకుడిని ఆహ్వానించే సాహిత్య రూపంగాను నిలుస్తుంది. ఈ దృష్టిలో చూస్తే, ఆధునిక మానవుని మానసిక, సాంకేతిక, అస్తిత్వ పరిస్థితులను సమగ్రంగా వ్యక్తీకరించేందుకు ప్రయత్నిస్తున్న తొలి సాహిత్య రూపాల్లో ఇది ఒకటిగా పరిగణించవచ్చు.

Oracle of Delphi



"I can't bear this torture anymore," said Omphalos.

"You are the center of the world. Cynosure of all the people that march everyday to Delphi to see you," Mount Parnassus tried to cheer up Omphalos.

"Two things. I am not even sure if that legend about Zeus and the two eagles is true. Second, how can you be so calm seeing your scars day in and day out. They remind me of my own mortality."

"There is only one answer.. Both are bringing people who pay to see us and preserve us for the future. And the ruins, bothering you, are like tattoo marks for me. They were painful in the beginning but I wear them with pride.

They look beautiful..The legend ensures you are left alone."

"You don't make sense? How can the same image evoke such images of extreme ends"

"Arent you in Delphi?"

Omphalos burst out into a slow rumble of laughter as the meaning sunk in.

"So you want me to believe what I want to believe even as you bamboozle me with your word play."

"Well, didn't Alexander conquer the world, thanks to what Prince Philip heard from the Oracle?"

"I never believed those oracles. They were intoxicated garbled words from the innocent farm girls brought into the caverns of you by the so-called priests. They called the place a Temple and the girls Pythias."

"But then those words ensure Greece and its people flourished," said Mount Parnassus burying all the fears and insecurities in the only logic that he found peace.

"How long? The Temple was destroyed more than once. People ensured that. And Nature aids by erosion from time immemorial."

"Here comes the guy, at the right moment as if on cue,"

"Who? Oh, I have seen him – Giriraj. I have seen him many times with a bunch of people. Sometimes with government folks and sometimes with conservators."

Giriraj seemed lost by the vastness of mountains and the abundance of the ruins surrounding him. The pain of seeing the damage done by his previous generations was hard to conceal on his expressive face, not yet lost in the ways of the world. He got a phone call. He saw the caller 'Dad'. He felt it like a call from the past that brought back to him all the trauma. He cut the call with an alacrity kicked in by his adrenaline.

"Yes Giriraj. He will ensure the place here is preserved without any damage. As you can see, he doesn't even entertain calls from his Dad when he is on the job. Your future is safe, rest assured."

"But then I saw him take away some of the fallen pillars from here."

"He does that with the right intention. Where possible they work on them to restore back to original condition. And if not possible to bring back, they store them in the museum in Athens."

"How come, you seem to have all the answers, past, present and future." It was more a statement of astonishment than a question.

Parnassus heard Himalayas chuckle over the waves.

"Why do you take the poor Omphalos on a ride? I haven't seen or heard about Zeus or the two eagles? Don't think you know for sure, either."

"It's a belief that brought relief to multitudes. Let Omphalos feel secure too. Remember this is Delphi!" Mount Panassus laughed.

"Don't laugh too much. The rumble may upset your folks. You are right. I have the burden of my own legends starting from the Mount Kailash," Himalayas sighed.

“I know how you were born, when that mass of island has come and pushed into the mainland. You are much younger than me.”

“I know. I am younger and have miles to go before I reach your stature. But then I also know that I am the tallest; the King of mountains. I’m assured of my immortality,” said the Himalayas with youthful conviction.

శ్రీ పోతులూరి వీరబ్రహ్మం

రాఘవేంద్ర తన టెస్లా కారు స్ట్రిప్ మాల్ లోకి తిప్పి ' దోశ – ఆశ ‘ రెస్టారెంట్ ఎదురుగా పార్క్ చేసి రెస్టారెంట్ వైపు అడుగు వేశాడు. బెస్ట్ బై, స్టేపుల్స్, బెడ్ బాత్ అండ్ బియాండ్ లాంటి పెద్ద పెద్ద షో రూమ్ లు ఉండే హై ఎండ్ స్ట్రిప్ మాల్ లాగ ఉంది. ఎందుకుండదు, అది అలా, ఆ అంగళ్లు ఉన్న స్ట్రిప్ మాలే ఒకప్పుడు. వరదాచార్యులు వచ్చి ఆ మొత్తం మాల్ కొనక ముందు. ఇప్పుడు స్టేపుల్స్ లో రెస్టారెంట్ ఉంటే, బెస్ట్ బై లో ఇండియన్ గ్రాసరీ స్టోర్ ఉంది. అలానే మరిన్ని అంగళ్లు. ఏదో అమీర్ పేట,బంజారా హిల్స్ వచ్చినట్లు అపోహ పడితే తప్పులేదు. కాదంటే అక్కడున్నంత జనం ఇక్కడ లేదు.

రాఘవేంద్ర వచ్చింది వరదాచార్యులను కలవడానికే. రాఘవేంద్ర వరదాచార్యులకు కుడి భుజం. వరదాచార్యుల కు పెద్ద బిజినెస్ ఉంది. ఆ విషయం చాలా మందికి తెలియదు. ఆ బిజినెస్ ప్రతీ సంవత్సరం రెట్టింపు అవుతూనే ఉంది. వరదాచార్యులు ఎప్పుడో ఒక సారి ఆ మొత్తం బిజినెస్ తనకప్పగించేసి రిటైర్ అయిపోతారని రాఘవేంద్ర ఆశ. దానికి కారణం వారిద్దరూ మధ్య ఉన్న పది పదిహేనేళ్ల వయస్సు వ్యత్యాసం. వరదాచార్యులు కూడా, ఆ నమ్మకం పెంచేటట్లు తన బిజినెస్ లోని పెద్ద పెద్ద ప్రాజెక్టులు రాఘవేంద్ర కు అప్పగిస్తుంటాడు.

రెస్టారెంట్ తలుపులు తెరిచి ‘జనం బాగానే ఉన్నారు, లంచ్ గుంపు’ అనుకుంటూ ఆ జనాలను దాటుకుని కిచెన్ లో దూరి అక్కడి వంట వాళ్ళను, వడ్డించే వారిని దాటి , ఆ కిచెన్ కు ఆనుకుని ఉన్న ఒక గదిలో అడుగు పెట్టాడు. ఆ గది వరదాచార్యుల ఆఫీస్. ఎదురుగా ఒక మూల ఎగ్జిక్యూటివ్ టేబుల్ కుర్చీ లు ఉన్నాయి. వరదాచార్యులు గది మధ్య అందంగా అమర్చిన సోఫా సెట్లో కూర్చొని ఉన్నారు. ఆయన కూర్చున్న చోట నుండి ఎదురుగా ఉన్న గుడిలోని వన్ వే అద్దంలోనుంచి కిచెన్ లో పని చేస్తున్న వారు ప్రస్ఫుటంగా, వారికవతల భోంచేస్తున్న కస్టమర్ లు చూచాయగా కనిపిస్తున్నారు. సాంబారు చేస్తున్నట్లు ఉంది. ఆ తాలింపు వాసన కమ్మగా అనిపించింది రాఘవేంద్రకు.

రాఘవేంద్ర తలుపు కొట్టి లోపలకి రావడంతో, "రా, రా రాఘవేంద్ర," అంటూ ఆప్యాయంగా పిలిచాడు వరదాచార్యులు.

రాఘవేంద్ర ముఖంలో నుదుటి మీద విభూతి పట్టాల మధ్య పడిన ముడత చూస్తూనే, అతనేదో కొంత ఆదుర్త తోనే ఉన్నాడని వరదాచార్యులకు అర్థమైపోయింది. ఏదో ఇబ్బంది కరమైన కోరికనే అడుగుతాడనిపించింది. తనకేదైనా ఫేవర్ అడిగినప్పుడు, ఆ ఇబ్బంది రాఘవేంద్ర ముఖంలో వరదాచార్యులు ఇది వరకే చూసాడు. షెర్లాక్ హోమ్స్ అంతా కాకపోయినా, మనుషుల వేష ధారణ, ముఖ కవళికలు, ప్రవర్తన బట్టి అంతర్యాలు అర్థం చేసుకోవడం వరదాచార్యులకు కొంత జన్మతః, మరింత తన బ్రతుకు తెరువు కోసం బాగా అబ్బింది. ' ఏదో పెద్ద పథకం మీదే వచ్చాడు...' అనుకున్నాడు వరదాచార్యులు.

"నమస్కారం స్వామి? ఎలా ఉన్నారు?" వరదాచార్యులు పాదాలను స్పృశిస్తూ అభివందనం చేశాడు రాఘవేంద్ర. అదేంటో 'కిస్సింగ్ ది రింగ్' లాగా వరదాచార్యులకు పని చేసే వారందరూ అలా ఆయన కాళ్ళ కు కలిసినప్పుడు, వీడ్కోలు తీసుకునేటప్పుడు మొక్కి తీరాల్సిందే, అదీ ఇలా రెస్టారెంట్ వెనుకున్న తన ఆఫీసులో కలిసినప్పుడు.

"నమస్కారం. ఇక ఉన్నావు. ఎన్టీ ఇలా ఆఫీసుకు నేరుగానే వచ్చేశావు. ఫోన్లో మాట్లాడి ఉండొచ్చు కదా," అన్నాడు వరదాచార్యులు.

"కలవాలనిపించింది. పోయిన వారం కలెక్షన్స్ గురించి ఎలానూ మీకు చెప్పాలి. అలానే నాకో కొత్త ఆలోచన వచ్చింది. అదీ మీతో పంచుకుందాం అనుకున్నాను. ఆ విషయం మాట్లాడ డానికి మిమ్మల్ని కలిస్తేనే మంచిదనిపించింది."

"బ్యాంకు లో డిపాజిట్ లు చూసాను. ఆదాయం ట్రెండ్ బాగానే ఉంది. కానీ మనదెక్కువుగా కాష్ ఆదాయం కదా, తెచ్చినట్లున్నావు." వరదాచార్యులు రాఘవేంద్ర తెచ్చిన గుడ్డ చేతి సంచిలో ఉన్న నోట్ల కట్టలను ఒక సారి చూసి తన టేబుల్ పక్కనున్న డ్రాయర్ లో ఆ సంచి పడేస్తూ. ఆ అరలో అలాంటి సంచులు మరి కొన్ని ఉన్నాయి. వరదాచార్యులకు పనిచేసే వారు ప్రతీ వారం ఆ డబ్బు సంచులు పంపిస్తూ ఉంటారు.

"అవునండి. బిజినెస్ బాగానే పెరుగుతోంది కదా. దానికి తోడు ఇప్పుడు జరుగుతున్న అల్లకల్లోల వల్ల వలస వచ్చిన మన జనాలకు భగవంతుడి అవసరం బాగా పడింది. దేవుడు ఆపద మొక్కుల వాడే కదా స్వామి."

"ముఖం సీరియస్ గా పెట్టుకొని భలే జోకులు వేస్తావు రాఘవేంద్ర. ఇంతకు ఏదో చెప్పాలన్నావు, ఏంటి?" ఒక ఒక నవ్వేస్తూ ప్రశ్నించాడు వరదాచార్యులు.

"మీరు స్టేట్ రూట్ 56 కి అటువైపు వస్తున్న ఇండ్లు చూశారు కదా..."

"వెస్లీ ఛాపెల్ లో కడుతున్న కొత్త కమ్యూనిటీ..." చెప్పబోతున్న మాటలు అర్ధాంతరంగా ఆపేసి, మ్రోగుతున్న ఫోన్ తీసి పిలుస్తున్నది ఎవరని చూసాడు. పట్టణంలో ఉన్న పెద్ద గుడి ట్రస్టు కమిటీ చైర్ సభాపతి. ఆ గుడి వారు పంపిన ఆర్-1 వీసా మీదే వరదాచార్యులు నలభై ఏళ్ల క్రితం ఈ దేశంలో అడుగుబెట్టింది. ఈ సమయంలో చాలా మంది ట్రస్ట్ అధికార్లతోనే తనకు పరిచయం ఉంది. గుడిని నడిపేది వారే కదా.

' ఒక నిమిషం..' అన్నట్లు చూపుడు వేలు నిలబెట్టి రాఘవేంద్రకు సంజ్ఞ చేసి ఫోన్ లో

"నమస్కారం సభాపతి గారు. ఏమిటీ ఇలా ఫోన్ చేశారు. ఎలా గుర్తుకు వచ్చాను నేను?" నవ్వుతూ పలకరించాడు వరదాచార్యులు.

"స్వామి నమస్కారం. మిమ్మల్ని మరచి పోవడం ఎలా సాధ్యం? మా ఇంట్లో అన్ని శుభ కార్యక్రమాలు, దోష నివారణ పూజలు మీరు ముందుండే జరిపించారు. మా అమ్మాయి పెళ్లి, మీకు తెలుసే ఉంటాడు ఆ బీచి రిసార్ట్ ఓనర్, రమేష్ పటేల్ వాళ్ళ అబ్బాయి తో కుదిరే లాగ ఉంది. మీరు ఒకసారి ఆ అబ్బాయి, మా అమ్మాయి జాతకాలు చూడాలి," అన్నాడు సభాపతి.

"పిల్లలు ఇప్పటికే కలిసి తిరుగుతుంటే జాతకాలతో పనేమిటండి? వాళ్ళ పెళ్లి మీరెలాను ఆపలేరు."

"వాళ్ళ జాతకాలతో బాటు నా భవిష్యత్తు కూడా ఈ పెళ్లి దృష్టి లో చూసి చెప్తారని. మీరు ఇదివరకు చెప్పినవన్నీ నాకు సత్యమయ్యాయి."

వరదాచార్యులకు గతం మరో సారి మనస్సులో మెదిలింది.

"సభాపతి గారు మీరే కదా ఈ గుడి కట్టడానికి మొదట సంకల్పించింది, అటు తరువాత గుడి కని నన్ను భారత దేశం నుండి పిలిపించింది. నేను గుడిలో ఉన్నంత కాలం సంతోషంగానే ఉన్నాను. పౌరోహిత్యమే ఎక్కువగా చేసేవాడిని. మీ లాంటి తెలిసిన వారికి మాత్రం జాతకాలు చెప్పే వాడిని."

"అదే నండి సమస్య. మీరు గుడి ట్రస్టీ లకు , ఈ నగరంలో ఉన్న హేమా హేమీలకు ఆస్థాన పూజారి అయ్యారు. వాళ్ళ ఇండ్లలో జరిగే గృహ ప్రవేశాలకు, సత్యనారాయణ స్వామి వ్రతాలకు, పిల్లల పెళ్లి లకు, బారసాలలకు, ఒకటేంటి సమస్త కార్యాలకు మీరు మాత్రం కావాలని కోరే వారు. మీరు వెళ్ళే వారు."

"అది సమస్య ఎలా అవుతుంది?" సమాధానం తెలిసినా సభాపతి ముఖంగా వినాలనే వరదా చార్యులు ఆ ప్రశ్న అడిగారు.

"సమస్య ఎలా అంటారా? మీరు పూజారులలో ఒక రోలెక్స్ వాచీ, రోల్స్ రాయ్ కారు, అమెక్స్ బ్లాక్ కార్డ్ లాగా ఒక ప్రతిష్టాత్మక పేరు సంపాదించుకున్నారు. దానితో మీకు వస్తున్నపేరు, ఆదాయం దాచి పెట్టడం కష్టమయ్యింది. దానికి తగట్టు, మీరు జాతకఫలాలు చూసి చెప్పినట్లు, మా పెద్దబ్బాయికి వ్యాపారంలో గొప్ప లాభాలు వస్తే, నేను కొని ఇచ్చిన లగ్జరీ కారులో తిరగడం మొదలు బెట్టారు. దానితో మీ కింద పనిచేస్తున్న పూజారులు, మా కొత్త కమిటీ కుర్రకారుతో కలిసి పథకం పన్ని మిమ్మల్ని గుడిలో నుంచి తొలగించారు."

"గెంటించారు అంటే బాగుంటుందేమో. నగరం వదలి పోవాలనే అనుకున్నాను. ఏదో ఈ జాతకాలు చెప్పడం చేదోడు వాదోడయ్యింది. గుడి వదిలిన తరువాత పౌరోహిత్యం కంటే ఈ జాతకాల వల్లే ఆదాయం. దానితోనే జీవితం నిలదొక్కుకో గలిగాను. అన్నీ మన మంచికే ఆ దేవదేవుడు చేస్తాడు. సత్యనారాయణ స్వామి ఆశీర్వాదం."

"అదీ అందరికీ సాధ్యం కాదండి. మీ నోటి పలుకులు సత్యవాణేనండి. అందుకే గా నేను ఇన్ని రోజులు నా జీవితంలో జరిగే మార్పులన్నిటిని మీ తో సంప్రదించే తీసుకుంటున్నాను. ఇప్పుడు ఈ పెళ్లి , నేను మొదలుపెడుతున్న కొత్త వెంచర్ అలాంటి మార్పులే. మీ జాతక ఫలితాలు, మీ ఆశీర్వాదం కావాలి."

"సరే సభాపతి గారు. పిల్లల జన్మ వివరాలు, కుండలీలు, ఆ కొత్త బిజినెస్ వివరాలు పంపించండి. నేను చూసి, లెక్కలు వేసి, పలితాలు మీకు ఫోన్ చేసి చెప్తాను," అని వరదాచార్యులు సభా పతి నుండి వీడ్కోలు తీసుకున్నాడు.

ఆ సంభాషణ వింటున్న రాఘవేంద్ర తను అడగాలనుకున్నది మరచిపోయి, "అంతా గొప్పగా మీరు జాతక ఫలితాలు ఎలా చెప్పగలుగు తున్నారు స్వామి.," అని తన ఆశ్చర్య నివృత్తి కి అడిగాడు.

వరదాచార్యులు నవ్వి, " 'బార్నం ఎఫెక్ట్' గురించి ఎప్పుడైనా విన్నావా?" అని అడిగాడు.

"లేదండి?"

"పోతులూరి వీరబ్రహ్మం గారి గురించి వినే ఉంటావు."

"ఆ విన్నాను. ఎన్నో సత్యాలు చెప్పారు కదా. 'ధర్మం తగ్గిపోతుంది, అబద్ధం పెరుగుతుంది' అన్నారు. అది రోజూ బుజువవ్వు తోనే ఉంది. 'నీళ్ళతో దీపాలు వెలిగిస్తారు' అన్నారు. కృష్ణ నది మీద కట్టిన శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచే మా ఊళ్ళో వీధి దీపాలు వెలగడం మొదలెట్టాయి. కానీ ఆయనకు మీరు చెప్పే జాతక ఫలితాలకు సంబంధం మేమిటి?"

"వీరబ్రహ్మం చెప్పినా, మరి మతంలో మరో స్వామి చెప్పిన, నేను చెప్పినా, చెప్పే ఫలితాల మాటలలోని మెళుకువలు ఒకటే. చెప్పే విషయం అర్థం అయినట్లు ఉండాలి. ఆ అర్థం అనేక విధాలుగా సమర్థించే విధంగా ఉండాలి. నీళ్ళతో దీపం వెలుగుతుంది అంటే నీకు శ్రీశైలం ప్రాజెక్ట్ గుర్తుకు వచ్చింది. దానికి కారణం ఆ జోస్యం మీదున్న నమ్మకం. అది ఏదో ఒక విధంగా ఆ విన్న ఫలితాలను నిజం చేయడానికి ప్రయత్నిస్తుంది."

"స్వామి గారి మాటలు సరే. మరి మీరు అలా చెప్పటం లేదు కదా?"

"చెప్తున్నాను. వెంటనే పట్టుకోక పోతే తప్పు పట్టను. అదే కదా నా పనికి కావలసింది. 'మీరనుకున్నది సాధిస్తారు. మరో రెండు ఏళ్లలో మీరు కోరుకున్నావి జరుగుతాయి. కానీ శని దృష్టి ఇంకా పోలేదు. నవగ్రహ పూజ చేయించాలి. ఆ పూజ చేసేటప్పుడు మీ మనస్సు నిర్మలంగా ఉండాలి. పలితం మీ నిష్ఠ పై ఆధార పడి ఉంటుంది.' అంటాను"

"సరిగానే ఉంది కదా. నాకేమి తప్పు కనపడలేదు."

"అదే కావలసింది. ఆ జాతకం చూపినతనికి మంచి జరిగితే, సమస్యే లేదు. మరో సారి నాదగ్గరకు వస్తాడు. మరింత డబ్బు ఇస్తాడు. ఒక వేళ జరుగక పోతే, నన్ను నిందించడు. తను నవగ్రహ పూజ నిర్మలమైన మనస్సు పెట్టి చేయలేక పోయాననుకుంటాడు."

రాఘవేంద్ర ఆశ్చర్యంగా ముఖంబెట్టి నవ్వేశాడు.

"నువ్వు గమనించావో లేదో. జాతకం కోసం వచ్చినతను, తనకు తెలియకుండానే నాతో నవగ్రహ పూజ చేయించడానికి రెడీ అయ్యిపోయాడు," అన్నారు వరదాచార్యులు.

"మీరు బిజినెస్ ఎలా అభివృద్ధి చేస్తున్నారో, నాకు తెలియందా? మిమ్మల్ని గుడి నుండి తీసివేస్తే, బాధ పడింది నేనే. అందుకే మీరు మీ కొత్త బిజినెస్ లో నిలదొక్కుకో గానే, మీరు అడిగిన వెంటనే నేనూ గుడిలో పనికి ఉద్వాసన చెప్పి, మీ తో కలిసాను. ఇప్పుడు జాతక పలితాలు, పూజలు కావాలంటే అరుదుగా ఇలా సభాపతి లాంటి వారికి మాత్రం చెప్తున్నారు. మన బిజినెస్ ఇప్పుడు ఎక్కడో అంతులేని ఎత్తులో ఉంది. మీ సమయం దొరకడం నా లాంటి వాడికే కష్టమైపోయింది. అందుకే ఆ వెస్లీ ఛాపెల్ లో గుడి విషయం..."

"ఏదీ ఆ కొత్త కమ్యూనిటీ దగ్గర కొన్న ఐదెకరాల ప్లాట్ ..."

మరో సారి ఫోన్ రింగ్ అవ్వడంతో వరదాచార్యులు చెప్తున్నది ఆపేసి ఫోన్ ఎత్తుకున్నారు – "నీ జూనియర్ శేషాద్రి నుంచి," అంటూ.

"ఏంటి శేషాద్రి ప్రొద్దున్నే ఫోన్ చేశావు."

"మియామీ నుండి క్లియరింగ్ ఏజెంట్స్ నుండి ఫోన్ వచ్చింది. మనం ఇండియా నుండి తెప్పించిన వస్తువుల మీద టారిఫ్ కట్ట మంటున్నారు. అలానే మియామీ పోర్ట్ నుంచి మన వెస్ట్ పామ్ బీచ్ వేర్ హౌస్ కి తరలించడానికి చార్జెస్ కూడా పెరిగాయి అంటున్నారు."

"ధరలు ఇలా పెరిగే సమస్య మన దేశంలోనే అనుకున్నాను. ఇక్కడ అమెరికాలోనూ కోవిడ్ తర్వాత మొదలయ్యింది. ఏమి చేస్తాం ముందు వేర్ హౌస్ కి తెప్పించు. ఫామ్ హౌస్ దగ్గరే మన వేర్ హౌస్ కట్టించడం మంచిదయ్యింది. లేకపోతే మన వస్తువులు ఉంచడానికి కూడా ఖర్చు తడిసి మోపెడయ్యేది. కొబ్బరి బొండాలు, తమలపాకు ఆకులు నుంచి, గో మూత్రం వరకు ఫామ్ లోనే పండించో, తయారు చేసో పంపిస్తున్నాం. ఇప్పుడు ఇండియా నుండి వస్తువులెందుకు? ఇక్కడ దొరకని వా?"

"కుంకుమ పూలు, గ్రానైట్ తో చేసిన శిలలు. ఆ రెండూ భారత దేశం నుంచి తెప్పించాల్సిందే. కాశ్మీర్ లో పండించే కుంకుమ పూల రంగు, సువాసన ఇక్కడ అలభ్యం. అలానే అక్కడి లా కొండలు త్రవ్వి, ఆ గ్రానైట్ బండల తో గుడికి కావలసిన మూల విగ్రహాలు, గుడి స్తంభాలు, అలంకరణలు శిల్పులతో మలిచి చేయించడం ఇక్కడ గుడి కడుతున్న వారికి అసాధ్యం. అలాంటి వస్తువులు మనం ఇండియా నుండి దిగుమతి చేసుకోవాల్సిందే."

"సరే ఇప్పుడు డబ్బు కట్టి క్లియర్ చేసి వేర్ హౌస్ కు తెప్పించు. అన్నట్టు ఇప్పుడు ఈ చిన్న చిన్న ఊళ్ళలో గుడులు కట్టడం మొదలెట్టారు. వీరి పోరు భరించడం కష్టంగా ఉంది. ఆ మిడ్ వెస్ట్ లో ఉన్న వారికోసం ఆర్డర్స్ తీసుకున్నాం కదా. ఆ స్ప్రింగ్ ఫీల్డ్ వారార్డర్ చేసిన మూల విగ్రహం ఈ షిప్మెంట్ లో ఉందా?"

"అది వచ్చే షిప్మెంట్ లో రావాలి. నేను వాళ్ళతో మాట్లాడుతాను లెండి. ఈ విషయం మీ దాకా లేవనెత్తనవసరం లేదు. "

"ఆలస్యమయ్యింది కాబట్టే నా దగ్గరకు వచ్చారు. మరో సారి మన కస్టమర్లు, నా దగ్గరి వరకు రాకుండా చూసుకో," కొంచెం విసుగ్గానే అన్నారు వరదాచార్యులు. ఫోన్ కూడా కట్ చేశారు.

"ఆ శేషాద్రి పై ఎప్పుడూ ఒక కన్ను వేసి ఉంచాల్సిందే. డబ్బు విషయంలో నిజాయతీ కానీ ఇలా పనులు చేయడంలోనే చాలా ఆలస్యాలు చేస్తాడు. గుడి కట్టే వాళ్ళు తొందర చేస్తూనే ఉంటారు. పరదేశం లో గుడి కట్ట సంకల్పించిన అపర భక్తులు కూడా పొద్దెరుగరు. గుడి అంటే మళ్లీ నేను వచ్చిన పని గుర్తుకు వచ్చింది. వెస్లీ ఛాపెల్ ప్లాట్ లో..."

"గుడి గురించేనా?"

"అవునండి."

"ఆ ప్లాట్ న్యూ జెర్సీ నుంచి ఇక్కడకు మూవ్ అవ్వాలనుకున్న నారాయణ శాస్త్రి తీసుకొని గుడి కట్టి నడుపుతానన్నాడు కదా. ఇంత వరకు మన సహాయం వల్ల గణేశ, బాబా, ఆంజనేయ అంటూ ఊళ్లో నలుమూలల ఉన్న స్ట్రిప్ మాల్స్ లలో పాతిక దాగా గుళ్ళు మన వాళ్ళు మన కంపెనీ ఫ్రాంచైజ్ కింద నడుపుతున్నారు. ఇక పాతికెకరాల స్థలంలో ఈ గుడి కూడా వస్తే సభాపతి లాంటి వాళ్లు లాభాపేక్ష లేకుండా కట్టిన గుళ్ళు నిలదొక్కుకో లేవు."

"ఈ కొత్త కమ్యూనిటీ లు వస్తున్న ప్రదేశం లో మన బిజినెస్ అభివృద్ధి చేయడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. ఆ ప్రాంత, ఆ పని నాకిస్తారా..."

రాఘవ మాటలు అర్ధాంతగానే ఆపేయాల్సి వచ్చింది. వరదాచార్యులు ' రాఘవాకి కూడా ఆశలు ఒక రవ్వంత ఎక్కువే అయ్యాయి. ఆ ప్రాంతంలో విపరీతంగా ఇండ్లు కడుతున్నారు, మన దేశీయులే ఆ మిలియన్ డాలర్ ప్లస్ ఇండ్లు ముందు వెనుక చూడకుండా బ్యాంకులలో అప్పుచేసి కొనేస్తున్నారు. భవిష్యత్తులో బాగా ఆదాయం వచ్చే ఆ ప్రాంతం తను కొట్టేయాలని చూస్తున్నాడు. అతను, అంతగా పెరిగితే, ఈ బిజినెస్ కే ముప్పు. నొక్కి పెట్టాలీ...' అన్న ఆలోచన కూడా అర్ధాంతగానే ఆపేయాల్సి వచ్చింది. దానికి కారణ, మాట, మంతి లేకుండా నేరుగా రూమ్ లోకి వచ్చిన వ్యక్తి వల్ల. వరదాచార్యుల విషయంలో ఆ పని ఒక్కరే చేయ గలరు.

మళ్ళీ వచ్చిన అంతరాయానికి రాఘవేంద్ర మనస్సు చివుక్కు మన్నా, "రా బాబు రా. గ్రీస్ నుండి ఎప్పుడొచ్చావు?" అన్నాడు వరదాచార్యుల ఏకైక సంతానం గిరిరాజ స్వామి ని చూసి.

"గ్రీస్ నుండి, మన దేశంలో తాతను కూడా చూసి వచ్చాను."

"మాట్లాడి చాలా రోజులయ్యింది. ఇక ఉన్నారు?"

"బాగానే ఉన్నారు. మీ మీద కోపం పోయినట్లు లేదు. మీ ప్రసక్తి ఒక్క సారి కూడా ఎత్తలేదు."

"తనను వదిలేసి వచ్చానని కోపం. మరి నేను రాజా పోతే నీవు ఇలా దేశాలు తిరుగగలుగేవాడివా? ఇలా మన బిజినెస్ మొదలు పెట్ట గలిగె వాళ్ళమా? ఇంత ఆస్తి పాస్తులు, పడి నందికి ఉపాధి కలిగించగలే వాళ్ళమా?"

"మరేం చెప్పాడు మీ తాత."

"తాత పౌరోహిత్యం చేస్తున్నది విజయనగర రాజులు కట్టిన ఆ పురాతన రామాలయంలోనే కదా. అది దేవాలయాల ఆదాయ, అభివృద్ధి శాఖ నడుపుతున్న, ఆలయ ప్రాంగణంలో వున్న రాతి శిల్పాలు అప్పుడప్పుడు మాయమవ్వుతున్నాయి. ఇటీ వల మన గుడి మహా మండపంలోని యాలి విగ్రహం ఎవరో కొట్టి తీసుకెళ్లి పోయారట. దాని గురించే మాట్లాడుతున్నారు. ఈ విషయం ఎత్తినా, మాట మార్చి గుడిని కొల్లగొట్టేస్తున్నారని ఒకటే రోదన. అయినా, ఆయన విషయం నీకు పట్టదు కదా."

గిరి రాజు కోపంగానే అన్నాడు.

"నీకు నా విషయాలు పట్టవు కదా. ఈ బిజినెసి చేయి నిన్ను నడుపనని వందల సార్లు అడిగాను. నువ్వు ఒప్పుకుంటే కదా. అలా దేశాలు వెంట బడి పర్యావరణం రక్షించాలని, ఆ స్వచ్ఛంద సంస్థలో చేరావు. వాళ్లు నీకిచ్చే జీతం అంతంత మాత్రమే. రేపు నీకు పెళ్ళి అయితే ఏం చేస్తావు? నువ్వో గురు గింజవి. నీ క్రింది నలుపు నీకే తెలియదు. నువ్వు నాకు చెప్పేదేమీ?" కోపంగానే జవాబిచ్చాడు వరదాచార్యులు.

"తాత గురించి చెప్పకూడదనే అనుకున్నాను. నేను వచ్చింది మన గుడి పక్కనున్న కొండల గురించి. మొన్న పోయినప్పుడు చూసాను. గ్రానైట్ మైనింగ్ అని ఆ కొండల్ని పిప్పి చేసి ఇప్పటికే కొన్నిటిని నేల మట్టం, మరి కొన్నిటిని సగం పైన తొలిచేశారు. చిన్నప్పుడు నేను చూసిన చెట్లు చేమలతో పచ్చగా ఉన్న కొండలు కావు. పగలు కొట్టిన బండల చరియలు గాయాల లాగ కనిపిస్తే, ఆ కొండల మట్టి రంగు ఎండిపోయిన రక్తం చారల లాగ కనిపిస్తున్నాయి నాకు. అలా కొండలు తవ్విన కంపెనీల పైన కేసు పెట్టాను. తవ్వుతున్న కంపెనీ గురించి విచారిస్తే, అది అక్కడి రాజకీయ నాయకుల బంధువులతో నువ్వు నడుపుతున్న బినామీ కంపెనీ అని పుకార్లు విన్నాను. అది నిజమైతే ఒక సారి నా మాట వినండి. ఆ పనులు ఆపండి. దయచేసి ఆ కంపెనీ మూసి వేయండి," గిరి రాజు ఆక్రోశంతో వేడుకున్నాడు.

"ఇక వేళ నువ్వు చెప్పాలనుకున్నది అది మాత్రం అయితే, నీ పనైపోయింది. నీవు వెళ్ళవచ్చు. నేను ఏమి కంపెనీలు, ఎలా, ఎక్కడ నడుతున్నానో నీతో చర్చించడానికి నీవు నా బిజినెస్ లో చేరి ఉండాలి. అప్పుడు నీ మాటకూ మతింపు ఉండేది."

వరదాచార్యులు గిరి రాజు కు గొడవపడటం రాఘవేంద్రకు కొత్తేమీ కాదు. వరదాచార్యులు నడిపే వ్యాపారం కార్పొరేట్ రంగం కంటే మాఫియా కుటుంబాలతోనే ఎక్కువ కలుస్తుంది. రాఘవేంద్ర మనస్సులో ఎక్కడి ఒక చిన్న ఊరట. గురు రాజు కు ఈ బిజినెస్ అంటే ఎవగించుకుంటాడు. తను వరదాచార్యుల వారసుడుగా ఈ వ్యాపారం తీసుకొని విస్తరించే అవకాశం ఒక నిండు సున్న. వరదాచార్యుల కుడి భుజంగా మెలుగు తున్న తనకు కాక ఎవరికి అప్పగిస్తారు ఈ బిజినెస్. రాఘవేంద్ర మనస్సు ఊరట చెందింది.

" నీలాంటి వారే ఈ ప్రకృతి వనరులు దోచి ఆ ప్రపంచం నడిపిస్తున్నారు. మీ అలక్ష్యం వల్లే నేను పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థ మేము చేస్తున్న పని డబ్బు, వనరులు లేక మూత బడేటట్టు ఉంది. ఇది మూత బడితే నా పోరాటాన్ని ఒంటరిగానే సాధిస్తాను. కానీ నీ బిజినెస్ చేరే ఆలోచన నాకే కోశానా లేదు," అంటూ గిరి రాజు విస విస వచ్చినంత అకస్మాత్తుగానే నిష్క్రమించాడు.

ప్రపంచమంతా విస్తరించిన తన వ్యాపార సామ్రాజ్యంలో పది వంతు కూడా తెలియని రాఘవేంద్ర ముఖంలో మారుతున్న రంగులు చూసి మనస్సులోనే నవ్వుకున్నాడు వరదాచార్యులు. ఇది నడపడానికి కావలసిన సామర్థ్యం ప్రపంచం అంతా తిరిగి ప్రపంచ దేశాల వ్యక్తులతో పని చేయగలిగిన గిరి రాజు వంటి వల్లే సాధ్యం. గాడ్ ఫాదర్ లోని మైకెల్ లాగా గిరి రాజు కూడా చివరికి ఈ బిజినెస్ వారసత్వం పుచ్చుకుంటాడని వరదా చార్యుల నమ్మకం. అది మానవ నైజం. తన నమ్మకం ఋజువు కు జాతకాల, పూజల అవసరం లేదు.

"ఆ వెస్లీ చాపెల్ ప్రాంతం నన్ను నడుపమంటారా? నాకెంతో ఆసక్తి ఉంది. నాకివ్వండి మీ ఆదాయం రెట్టింపు చేసి పెడతాను."

వరదాచార్యులకు రాఘవేంద్ర లాంటి వారిని వారి మోటివేషన్ తగ్గకుండా వదిలించుకోవడం వెన్నతో పెట్టిన విద్యనే.

"నీ కు ఇవ్వాలనే అనుకున్నాను. కానీ ఏవో అడ్డంకుల కనిపిస్తున్నాయి. నీ క్రింది పని చేస్తున్న శేషాద్రి కి ఇస్తాను. అతను మరిన్ని బాధ్యతలును కావాలని చాలా సార్లు నన్నడిగాడు. నువ్వేమంటావు?"

శేషాద్రి ఈ పని ఇచ్చారంటే రెండు విధాలుగా తను చేస్తున్న పని బలహీన పడినట్లే. ఒకటి తన కింద పని చేయడాని శేషాద్రి అంతా ఎదగాలంటే సమయం పడుతుంది. దానికితోడు ఇప్పుడు వరదార్యుల దగ్గర ఉన్నందువల్ల తనకు ఉన్న పేరు పరపతి బాగా తగ్గుతుంది. తన దగ్గర వచ్చే జనం పలుచబడుతారు. శేషాద్రి దగ్గరకు పోవడం మొదలు పెడతారు. ఆ కొత్త ప్రాంతం ఎదుగుదల వల్ల తన్ను మించిపోయిన ఆశ్చర్య పడవలసిన పని లేదు.

జిలేబీలు వేస్తున్నట్టున్నారు . సలసల కాగుతున్న నూనెలో జిలేబీలు కాలే సువాసన రాఘవేంద్రకు ఇష్టమే. కానీ ఎందుకో ఆ క్షణం నోట్లో ఆ వాసనకు ఊరుతున్న నీరు చేదుగా అనిపించింది.

"నాకా ప్రాంతం, ఆ ప్రాంతం జనాలు బాగా పరిచితం...," మాటలు నాన్చ సాగాడు రాఘవేంద్ర.

"నువ్వు పట్టు బడితే నీకిస్తాను, రాఘవేంద్ర. కానీ నాకు ఏదో అడ్డు కనిపిస్తున్నది. నువ్వు రాహు కేతువుల పూజ నిష్టతో చేయి. అది తొలగిపోతుందనుకుంటాను."

రాఘవేంద్ర కు విషయం అర్థం అయిపోయింది.

"అబ్బే అవసరం లేదండి. మీరనుకున్నట్టు శేషాద్రి కే ఇవ్వండి. అతనికి ఆ దోషాలేమి ఉన్నట్టు లేదు."

రాఘవేంద్ర ఇక చేసేది ఏమి లేదని, వీడ్కోలు తీసుకోవడానికి లేచాడు. వరదాచార్యులు టేబుల్ డ్రాయర్ తీసి రాఘవేంద్ర మూట తో బాటు మరో మూట కాష్ రాఘవేంద్ర చేతికందించాడు.

"ఒకటి ఆ శేషాద్రికికివ్వు. ఆ టారిఫ్ గొడవలు పరిష్కారం చేయమని ఇదివరకే చెప్పాను. మరో మూట ఆ గిరి రాజు పనిచేస్తున్న సంస్థకు పంపించు. వాడికి, ఆ సంస్థకు జాతకాల పిచ్చి లేదు. వాడు మన జనంలో పడడానికి ఇంకా సమయం ఉంది. అంత వరకు ఈ డబ్బు వాడు జీవన పాఠాలు నేర్చుకోవడానికి విరాళం అనుకుందాం."

ఇచ్చేటప్పుడు చేతిలో బిడ్డలా అనిపంచిన డబ్బు సంచి, రాఘవేంద్ర కు, సింధుబాద్ భుజాల మీద ముసలాడిలా... భారంగా అడుగులు వేస్తూ ' దోశ – ఆశ ' బయట పడ్డాడు.

Doomsday?

Giriraj didn't like this trip. He didn't like to see anything destroyed. And here he was in a hotel room in Hilo waiting for the call from the Park Ranger of the Hawai'i Volcanoes National Park. The constant chatter of the local TV station covering the Kilauea was only amplifying his darker mood. The reason his mood progressed from dark to darker was the chance encounter with Seshadri and his family at the airport. He saw them entering the airport as he was coming out. He knew Seshadri as father's trusted aide.

“Hi Giriraj. Good to see you. What are you doing here? Haven't you heard about the volcano activity? People are leaving. We had to cut short our holiday.’

“Hello Sir. Good to see you all,” Giriraj hugged Seshadri, “It’s related to my job I need to study and write a report on the impacts of these volcanic explosions and possible recovery plans.’

“Yes, your Dad tells us about your job proudly from time to time. But in his heart, I bet he is waiting for you to come back and take over his work.”

“I don't like his business. He is running Temples as a business venture. I don't believe in that and his value system,” Giriraj replied bluntly as Seashadri was considered a family member. He believed all business associates working for his father were part of his mafia family.

“You are mistaken. I owe a lot to your father. This family vacation is thanks to your father. He has provided jobs and financial support to a number of people. There are people who worship him.”

Giriraj heard these stories before. He didn't relish them. He cut the conversation as quickly as possible and got away from the airport.

His mood went down from then onwards. It was also accelerated when the news of his boss, whom he worshipped for starting this wonderful non–profit organization got entangled along with a number of prominent people of the society in sex scandal. The TV news readers were having a field day by alternating the coverage of the news between the scandal and volcanic explosions.

Giriraj, immersed in his thoughts, was startled by the phone call. It was from the Park Ranger. Giriraj took the phone and went out to join the Park Ranger in his Jeep. Mount

Kilauea must have erupted again. Huge red flames and a cloud of ash, could be seen miles away. Giriraj was planning his activities to survey and evaluate the damage and recommend measures to preserve the Park.

“The eruption is on the observatory side, thank God,” said the Park Ranger.

“How does it help?”

“The observatory has already been evacuated. This flow will cut off the access and perhaps damage trees on its path. No damage to humans as the villages they inhabit are on the other side.”

“But trees are lost. And with continuous eruptions , it's a matter of time the mountain gets destroyed too.”

“I am not worried about trees. The ash and mud thrown out by the Volcano ends up being one of the most fertile soils. We may in the long run end up with even thicker forests. Some may get razed to create profitable pineapple plantations,” the Park Ranger sounded upbeat.

“Looks like you have seen too many of these that made you immune. It’s a show of shock and awe for me. I still can't digest the destruction that is razing down these mountains.”

“Let’s follow the lava path.”

“Why? I have seen enough in the Park. Let’s go back. I need time to assimilate. Later I can work on my paper and presentation.”

“Don't worry. I know the path of this lava. The road we are driving is still far away for us to feel uncomfortable.”

After winding paths, the Park Ranger took Giriraj to a high spot that perhaps only some like Park Rangers knew existed. The view there was panoramic.

Giriraj saw a lava eruption in the distance on Mount Kilauea. He could see the lava flow all the way into the sea, raising a cloud of steam.

And on the way, he could see the lava flows accumulating as mounds.

“One day those mounds will be the new mountains on this Island,” said the Park Ranger.

Giriraj suddenly wasn't sure of the purpose of his visit. The early morning sun, thanks to the dust in the sky, was looking like a moon. There wasn't a need to take away the eyes. Such a beautiful sight. Suddenly it dawned on him, the Sun extends that concession at sunrise as well as the sunset, every day.

★ ★ ★ ★

COMMENTS